సమీక్ష

# కొత్త కోణం

ఇవి పిల్లల కథలా, పెద్దల కథలా అన్న చర్చ పక్కన పెడితే, మంచి కథలని మాత్రం చెప్పాలి. ఇంత జీవితమున్న సాహిత్యం ఈమధ్యకాలంలో రాలేదని ఒప్పుకోవాలి. బాల్యమంటే అమాయకత్వం, బాధ్యతల్లేనితనమే అని ఎందుకనుకోవాలని ఈ కథలు తిరగబడతాయి. ఇప్పటిదాకా అచ్చుకు నోచుకోని జీవితాలను ఈ పుస్తకాల్లో చదువుతాం.



ఖదీర్‌బాబు 'మక్కాలు, ఆఫ్‌రేటు, బజ్జీ, బజ్జీ' కథ చదివితే, ఎప్పుడూ కాన్వెంట్ పిల్లల పుస్తకాల బరువు గురించే మాట్లాడేవారికి, పుస్తకాలు కొనడమూ బరువైన జీవితాల గురించి కూడా తెలుస్తుంది. గోపిని కరుణాకర్ 'దుత్తలో చందమామ'కు జనం భాషతో ప్రాణం వచ్చింది. గొర్రెలకాపరి కులంలో పుట్టి యూనివర్సిటీ ఉపాధ్యాయుడి దశకు ఎదిగిన కంచె ఐలయ్య 'అవ్వపోరాటం'లో తన తల్లి జీవితాన్నే చిత్రించారు. 'గోనెసంచి అబ్బాయి', 'వాడ పిల్లల కథలు', 'తలకాయకూరతో బలే తలకాయనెప్పయినా', 'కాలం పంపిన అతిథులు', 'కోతులు కళ్లద్దాలు -సన్ని'... డిఫరెంట్ టేల్స్ పుస్తకాలన్నీ కొత్త శైలినీ కొత్త బొమ్మనీ పరిచయం చేయడానికి ప్రచురించినవే. ఒక్కొక్కటీ యాభై రూపాయలు.

ప్రతులకు: అన్వేషి రిసెర్చ్ సెంటర్ ఫర్ విమెన్స్ స్టడీస్, 2-2-18/49
దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్.

— సూరి

# విలువల విజ్ఞాన సర్వస్వం



ప్రేమ, క్షమాగుణం, పరోపకారం పాపభీతి, ధీరగుణం... ఒకటనేమిటి, మనం కోల్పోతున్నవన్నీ ఈ పుస్తకంలో దొరుకుతాయి. ఇందులో రామాయణ కథలున్నాయి. భారత కథలున్నాయి. ఉపనిషత్తుల నుంచీ పురాణాల నుంచీ తీసుకున్న కథలున్నాయి. వాటి వెనకున్న అపారమైన నీతిని కూడా వివరించారు ప్రయాగ రామకృష్ణ. 'కోపం మంచిచెడుల్ని హరిస్తుంది. కోపం వల్ల గొప్పతనం పలచబడుతుంది. గుణం తరిగిపోతుంది. సంయమనం కోల్పోతాం...' అని ప్రారంభించి కోపం వల్ల నష్టపోయిన మేధాతిథి కథ ప్రస్తావించారు. పిల్లల పెంపకం గురించి చెబుతూ అష్టావక్రుని కథ చెప్పారు. సందర్భోచితంగా పెద్దల ప్రవచనాలు జోడించారు. అన్ని కథల్లో ఏదో ఒక కథ, అన్ని సూక్తుల్లో ఏదో ఒక సూక్తి... పాఠకుడి మీద ప్రభావం చూపినా, రచయిత ప్రయత్నం నెరవేరినట్టే. చివరిగా ఒక్క మాట. కథనంలోని తెలుగుదనం పుస్తకం పేరులోనూ ఉట్టిపడితే బావుండేదనిపిస్తుంది 'ఎపిక్స్ అండ్ ఎథిక్స్' చదివాక.

**ఎపిక్స్ అండ్ ఎథిక్స్**
రచన: ప్రయాగ రామకృష్ణ
పేజీలు: 169; వెల: రూ.125/-
ప్రతులకు: రచయిత
12-2-828/ఎ/11, అంబా గార్డెన్స్,
మెహిదీపట్నం, హైదరాబాద్.

— కాంతి

# మంచి కథలు

'తెలుగులో మంచి సాహిత్యాన్ని అందించగల రచయితలను ప్రోత్సహించడం' తమ ముఖ్య ఉద్దేశాల్లో ఒకటని సి.పి.బ్రౌన్ అకాడమీ ప్రకటించింది. ఆ ప్రయత్నంలో భాగంగా 'నవ్య' వీక్లీ సౌజన్యంతో నిర్వహించిన 2008-కథల పోటీలో సుమారు 500 మంది కథకులు పాల్గొన్నారు.



ఇతివృత్తం, శైలి, భాష, ఇతరాలు కొలమానాలుగా నిగ్గుతేల్చిన ఇరవై కథల సంకలనమిది. పురిటిగడ్డపై మమత, అడవిపల్లెలో భద్రత, మారుతున్న మానవ సంబంధాలు, వృత్తి కళాకారుల బతుకుపోరు, కన్నవారిపై చిన్నచూపు, అద్దెకు గర్భాశయం... వంటివి వస్తువుగా స్వీకరించి కథకులు కొత్త కోణాలను ప్రతిభావంతంగా ఆవిష్కరించారు. శిల్పపరంగా కథలు ఒకదానితో ఒకటి పోటీ పడ్డాయి. అటు రాష్ట్రం ఉత్తరం కొసలో 'ఒలమ్మ నానేటి సేదునూ' శైలినుంచి, ఇటు దక్షిణం చివర 'మీరంతా బిరిన్నే ఎలబారిపొండి' శైలివరకు కథల్లో విరిసిన రంగుల మాండలిక హరివిల్లు పాఠకుల్ని మురిపిస్తుంది. తెలుగు కథ శతజయంతి జరుపుకుంటున్న తరుణంలో ఈ ప్రచురణ చక్కటి కానుక.

**బహుమతి కథలు-2008;** పేజీలు: 213; వెల: రూ.150/-
ప్రతులకు: సి.పి.బ్రౌన్ అకాడమీ, 104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నం.200
ద్వారకాపురి కాలనీ, పంజగుట్ట, హైదరాబాద్-82.

— జి.రా.

## కొన్ని ప్రస్తావనలు

### ఇప్పుడు 'ప్రవృత్తి' కవులు

విప్లవ రాజ్యాధికారంకోసం ఎంతలా, శ్రీశ్రీలాంటి విరాళీల్లుతున్నాయి. రాసు రాసు ఏవరాజీ 'కనుమరుగవు'తోంది. ఎవరూ దేనికీ బాధ్యులు కారు. ఎవరినుండీ దేనికీ జవాబు లేదు. ఏది దిక్కో? ఏది దారో అంటూనే- కవి అంతకుముందు దొర్లిన కన్నా ఒకటి. అందుకే- కవి కవిత్వప్రవృత్తిలోకి వెళ్లిపోయాడు తనకు తెలిసిన బాషలో, తనకు తోచిన భావంలో. మళ్లీ పాడనీ, పరవశించి కిందు కోయిలలు అడనీ!

—యింద్రప్రస్థ రమేష్

### స్మృతిసంపుటాలలో 'కోకిల'



ఇవి మధురస్మృతులు, మధురానుభూతులు...అదో బాల ప్రపంచం, బాల్య జీవితం. వేసవులు గాలిలో ఊరడిల్లుతాడు. నాకోసం కేకే వేదిపులంటారు. 18వ శతాబ్దం సూఫీలని అలాఉద్దీన్ రూమీతో జతకలపాడు. హిందూస్తానీ గాయకుల గానంలో పరవశిస్తాడు. ప్రకృతివేదికి వెదురుపోతలా కోకిల ధ్యానగచ్ఛల అంటాడు. నగరంలో ఉంటూ నగరంతో మమేకం కాలేకపోతాడు. బాల్యంలోకి వెళతాడు. చుట్టూవున్న ప్రకృతి మమకారంతా దుబ్బుకుంటాడు. నగరాన్ని కూడా సవరంగా దర్శిస్తాడు. ఇప్పుడు 'కోకిల ప్రవేశించే కాలం'లోకి పిలుస్తున్నాడు.

శ్రీ ప్రచురణగావచ్చిన వాడ్రేవు చినవీరభద్రుడి కవిత్వం 'కోకిల ప్రవేశించే కాలం' వెల: 75రూపాయలు, ప్రతులకు: డాక్టర్ సి. విజయశ్రీ 36, వనోదయ కాలనీ, వెంకటేశపురం, హైదరాబాద్- 28

అడవిమధ్య కొండవాలలో / ఇల్లు కట్టుకున్నారు వాళ్లు
ప్రేమతో మనుష్యుల్ని కన్నారు / పూలగాలుల్లో ఉగ్గపోశారు
కష్టించి పనిచేశారు, ప్రొద్దు / జీవితం కలిసినందుకున్నారు
అంతిమంగాని సిద్ధసమరరేని / ఆత్మీయులకోసం ఎదురుచూశారు
జీవించగలిగినంతకాలం జీవించాక / ఎవరికీ సెలవిమ్మండకుండా వెళ్లిపోయారు
మానవజాతినెట్లు పూచింపారన మా నాన్న / పిలుచూసిన సేపెట్టలోపల మా అమ్మ
ఇప్పటికీ ఆ వెన్నెలీవని పాదరింటలో / వారిద్దరూ మసలుతున్నట్టే ఉంటుంది
కచ్చితంగా కలుస్తు దరువులో కెణ్ణకుని / కోకిల ప్రవేశించే కాలమనుకి గిరిగొస్తుంది.
(కోకిల ప్రవేశించే కాలం)

### వెయ్యి నవలల కొవ్వలి




"కొవ్వలి తను కొంతలో లేని ఆడపిల్లలుండేవారు కారు. ఆ అదృష్టం అందరికీ పదునులు లా" అని ఎవరి రచనల గురించి చలం అన్నారో- ఆ కొవ్వలి 1918లో జన్మించి 1975లో మరణించే వరకూ నవలా రచన చేస్తూనే ఉన్నారు. ముఖ్యంగా 30,40 దశాబ్దాలలో రారాజ విరివిగా రాశారు. ఒకే సంవత్సరంలో వంద నవలలు, తెలుగు బాషలో వెయ్యి నవలలు రాసిన కొవ్వలి నవలల్లో 18 నవలల్ని 'విశాలాంధ్ర' వారు ఇప్పుడు తెలుగు పాఠకులకి అందించారు.

ఇప్పట్లో కాలక్షేపపు నవలలుగా ప్రసిద్ధి పొందిన కొవ్వలి నవలా వస్తువుల్ని చూస్తే ఇప్పటికీ విస్మయం కలిగే భావాలు కనిపిస్తాయి. కొవ్వలి రాయని విషయం లేదు, భావం లేదు. తనకి అత్యాధునిక అనిపించిన బాల్య వివాహాలు, వరకట్నం, వరకాన్యా పిసినారితనం, బాల్యనితంతువులు, వ్యభిచారం, పేదరికం, వివాహేతర సంబంధాలు, మొగుడి ఖర్చులు, మోసాలు... ఇలా అనేక విషయాల గురించి విస్తారంగా సామాజిక చిత్రాలెన్నింట్నో అందిస్తూ రాశారు. 1930ల్లో ఈ విషయాల గురించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయన అవసరించిన కొన్ని పద్ధతుల్ని చెప్పుకుంటే ప్రస్తుత సాహిత్య ప్రపంచానికి కొన్ని ఉపయోగాలుంటాయి.

1. ఇంటుకి నవలకి అతి తక్కువ (12 పైసలు మొదలి 25 పైసలు) వెల నుండారని పబ్లిషర్స్‌కి కండిషన్ పెట్టి ఇలా అచ్చేలా చేశారు.
2. తన నవలలు ఎక్కువ మంది పాఠకులకు చేరాలని ఉచ్ఛారణల్లోనూ రైల్వేస్టేషన్ల చోటూ, జనం రద్దీగా ఉన్నచోట్ల తిరనుందారా.తో పాటు అమ్మించారు.

కొవ్వలికి రావలసినంత గుర్తింపు సాహితీ ప్రపంచంలో వచ్చిందా- రాకపోతే కారణాలేమిటి అని ఆలోచిస్తే- ఇంతవ రచనల్లో పేదల బాధలు వర్ణిస్తాడీ, మరో రచనలో పేదవారి కష్టాలు ఎగతాళి చెయ్యడం, స్త్రీల సమస్యల పట్ల చెప్పుకునే వాళ్ళన్ని కోరుకుంటే కొందరు స్త్రీల చిత్రణ వర్ణన. వర్ణ వివక్ష ఉండకూడదంటూనే 'కులం'ని పొగిడే సంభాషణలు... పరస్పర విరుద్ధభావాలు ఉన్నాయి. ఇలా అందనానికి బహుశా ఆ కాలపు అవగాహన, విరివిగా రాయాల్సిన తొందర, ప్రతి పేరున్న పిల్ల అందమేలేని అవగాహనలో లోపం. సమస్య మూలాల్లోకి వెళ్లలేకపోవడం, అలాగే సమాజంలో ఉన్న ప్రతి విషయాన్నీ రాయడం వల్ల ఏ ఒక్క విషయం పట్ల తీవ్రమైన మరల్చ ఇవ్వలేకపోవటం విస్మరణకపోవడం కారణమేమో అనిపిస్తుంది...

"పుస్తక సంపాదన కోసం కోట్లు ఖర్చుపెట్టే వారింత మంది ఉండగా, చిలకాలలు, అనాధలకు ఒక్క ఆశ్రయం?
"ఒక్క బాంధవ్యాలను తెంచటానికే, చేసి సంబంధాలను కల్పించడానికే నియమనిబద్ధతల కారణం ... బాంబే జనక వాక్యాలు జీవిత సత్యాల్లే ఆయన నవలల్లో కన్పిస్తాయి. కొవ్వలి గురించి తెలుసుకోవడానికి తప్పక చదవాల్సిన పుస్తకం. ఆయన రాసిన వెయ్యి నవలల కొన్ని ఇవ్వడం బాగుంది.

— అక్కినేని కుటుంబరావు
కొవ్వలి నవలలు కొన్ని, కొవ్వలి లక్ష్మీనరసింహారావు
పేజీలు 567, వెల రూ.250, ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్